# <u>శ్రీ లంక ప్రధాన మంత్రి భారత పర్యటన (అక్టోబర్ 4-6, 2016)</u>

అక్టోబర్ 3, 2016

6 అక్టోబర్ 2016 న జరగనున్న ఇండియా ఎకనామిక్ సమ్మిట్ కొరకై శ్రీ లంక ప్రధాన మంత్రి HE రానీల్ విక్రమసింగే ఒక డెలిగేషన్ తో వస్తున్నారు. అక్టోబర్ 6 న ఇండియా ఎకనామిక్ సమ్మిట్ ప్రారంభ ప్లెనరీ లో శ్రీ లంక ప్రధాన మంత్రి భారత వాణిజ్య మరియు పరిశ్రమల రాజ్య మంత్రి Mrs నిర్మలా సీతారామన్ తో పాటు పాల్గొంటారు.

ఈ పర్యటనలో, శ్రీ లంక ప్రధాన మంత్రి భారత రాష్ట్రపతిని HE శ్రీ ప్రణబ్ ముఖర్జి ని వెళ్ళి కలుస్తారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది పర్యటిస్తున్న శ్రీ లంక ప్రధాన మంత్రి గౌరవార్థం మధ్యాహ్న విందు ఏర్పాటు చేస్తారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ శ్రీ లంక ప్రధాన మంత్రి ని వెళ్ళి కలుస్తారు.

వారి ఇతర సమావేశాలలో గృహ మంత్రి, రోడ్డు రవాణా మరియు హైవే మరియు షిప్పింగ్ మంత్రి, పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రి మరియు జాతీయ భద్రత సలహాదారు లతో సమావేశాలు వున్నాయి.

శ్రీ లంక ప్రధాన మంత్రి తో పాటు వారి సతీమణి ప్రొఫెసర్ మైత్రీ విక్రమసింగే, కీలక మంత్రులు మరియు ఉన్నతాధికారులు వస్తున్నారు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 3, 2016